## సర్ ప్రక్రియలో నిర్లక్ష్యంపై షోకాజ్ నోటీసులు

**పెద్దేముల్, మే 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ సేవలు ప్రజలకు సమయానికి అందించడం ప్రతి పంచాయతీ కార్యదర్శి, బిఎల్ఓల భాధ్యతని మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొంతమంది పంచాయతీ కార్య దర్శులు, బిఎల్ఓలు విధుల పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు అందు తున్నాయని తెలిపారు.
విధుల పట్ల నిర్లక్షం వహించిన తట్టెపల్లి పంచాయతీ కార్యదర్శి బి.గోపాల్‌కు, జయరాం తాండా (ఓ) పంచాయతీ కార్యదర్శి డి.మల్లేష్‌కు ఆర్‌డిఓ షోకాజ్ నోటిసులు జారీ చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, ధృవీకరణ ప్రక్రియలను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ఇంటింటి సర్వేలు సక్రమంగా నిర్వహించి ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల కమిషన్, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# విసిగి.. వేసారి..రోడ్డెక్కిన జనగాం

★వారంగా కొనుగోళ్లు లేవని అన్నదాతల మండిపాటు ★పండించిన పంటను సకాలంలో అమ్ముకోలేకపోతున్నామని ఆవేదన ★తీసుకెళ్లిన ధాన్యం తడిసిపోతోందని ఆగ్రహం ★దిగివచ్చిన యంత్రాంగం ★అదనంగా రెండు లారీలు ఏర్పాటుచేసిన అధికారులు ★కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ

# లారీలు వస్తలేవ్



కొనుగోలు కేంద్రాల వద్ద నిలిచిపోతున్న ధాన్యం
రైతులకు తప్పని ఎదురుచూపులు
అకాల వర్షంతో తడిసిముద్దవుతున్న దిగుబడి
తేమ, తరుగు పేరుతో పది కిలోలు కోత
మిల్లుల వద్ద అన్‌లోడింగ్ మందకొడి

మిల్లర్లు, కాంట్రాక్టర్ల మధ్య సమన్వయ లోపమే కారణం
దిద్దుబాటు చర్యల్లో యంత్రాంగం విఫలం

లారీలు రాక.. కుల్కచర్లలో ఆరుబయట ఉండిపోయిన ధాన్యం బస్తాలు

**పరిగి, మే 27, ప్రభాతవార్త :** పంట చేతికొచ్చి పది రూపాయలూ లాభం పొందొచ్చు అనుకున్న రైతులకు వరి కొనుగోలు కేంద్రాల వద్ద నిరాశే మిగులుతోంది. అనుకున్న దాని కంటే ఎక్కువ మొత్తంలో వరి ఈ సారి పండటంతో కొనుగోలు, ధాన్యం నిల్వలపై అయోమయ పరిస్థితి ఏర్పడింది. రైతులు చెమటోడ్చి, పెట్టుబడి పెట్టి పండించిన ధాన్యం అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. అధికార యంత్రాంగం, మిల్లర్ల సమన్వయ లోపం కారణంగా.. విక్రయించటానికి తీసుకెళ్లిన ధాన్యం రోజులతరబడి కొనుగోలు కేంద్రాలలోనే ఉండిపోతోంది. మరోవైపు సేకరించిన ధాన్యం నిల్వచేయటానికి ముందస్తు చర్యలు తీసుకోవడంతో అధికారులు చతికలిపడ్డారు. కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని గోదాములు లేక ఆరుబయట కూడా ధాన్యం బస్తాలు దర్శనమిస్తున్నాయి. పరిగి నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాలలో సివిల్ సప్లై, ఎఎంసి, డిసిఎంఎస్, పిఎసిఎస్ శాఖల ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పలు కేంద్రాలలో సిబ్బంది నిర్వహణ లోపం, గోనే సంచులు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తూకం వేసిన బస్తాలను మిల్లులకు రవాణా చేయటంలో కాంట్రాక్టర్ల నిర్లక్షం వహిస్తున్నారు. ఫలితంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. అటు రైస్ మిల్లులలోనూ అన్ లోడింగ్ ప్రక్రియ మందగొడిగానే సాగుతుండటంతో ధాన్యం లారీలు కిలోమీటర్ మేర క్యూ లైన్లలో నిలిచిపోతున్నాయి. ఈ విషయంలో స్వయంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ మిల్లర్లు, కాంట్రాక్టర్లు ఉదాసీనత వీడటంలేదు. తమకు ఇబ్బందులు కలగకుండా లారీలు, హమాలీలను పెంచుకుని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం రాత్రి పరిగి నియోజక వర్గంలో కురిసిన అకాల వర్షానికి పలు చోట్ల ధాన్యం బస్తాలు తడిసిముద్ద అయ్యాయి. తేమ శాతం, తాలు పేరుతో 40కిలోల బస్తాకు రెండు, మూడు కిలోలు తరుగు తీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వలన క్వింటాలుకు ఏడు నుంచి పది కిలోలు నష్టపోతున్నామని చెప్పారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కనీస వసతులు కల్పించి, ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.



తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న రైతు



చౌడపూర్ కేంద్రంలో విక్రయానికి తెచ్చిన ధాన్యంతో ఉన్న వాహనాలు

"ధాన్యాన్ని ఎండబెట్టి తెచ్చినా, అధికారుల నిర్లక్ష్యం వల్ల కురిసిన వర్షానికి తడిసిపోయింది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఓ పక్క తేమ, తరుగు అంటూ కొర్రీలు పెడుతూ తూకంలో మోసాలకు పాల్పడుతున్నారు"
-జనగాం రైతుల ఆవేదన



పెద్దేముల్ మండలం మంబాపూర్ వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న జనగాం రైతులు

**పెద్దేముల్, మే 27 ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడింది. ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర ఆలస్యం, లారీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం గుట్టలుగా పేరుకుపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారుల పట్టింపులేనితనంపై మండిపడుతూ పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన రైతులు బుధవారం తాండూరు–హైదరాబాద్ ప్రధాన రహదారిపై మంబాపూర్ వద్ద చెట్ల పొదలు అడ్డంగా వేసి భారీ రాస్తారోకో నిర్వహించారు. గత వారం రోజులుగా లారీలు రాకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్దే రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రవాణా కల్పించడంలో అధికారులు పూర్తిగా [illegible]యారని మండిపడ్డారు. సకాలంలో గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇటు గన్నీ బ్యాగులు, అటు లారీలు లేక ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోవడంతో రాత్రి కురిసిన వర్షానికి పంట అంతా తడిసి ముద్దయిందని వాపోయారు. "ధాన్యాన్ని ఎండబెట్టి తెచ్చినా, అధికారుల నిరక్ష [illegible]ల్ల వల్ల కురిసిన వర్షానికి తడిసిపోయింది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఓ పక్క తేమ, తరుగు అంటూ కొర్రీలు పెడుతూ తూకంలో మోసాలకు పాల్పడుతున్నారు" అని రైతులు ఏకరువు పెట్టారు.

**రంగంలోకి అధికారులు..**

రైతులు దాదాపు గంటపాటు రాస్తారోకో చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపిడిఓ తిరుమలస్వామి, డిసిఎంఎస్ ఇంచార్జ్ సలాంపాష, తాండూరు రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ ప్రశాంత వర్ధన్, కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్. నారాయణరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులతో సంప్రదింపులు జరిపి, సమస్యలు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. లారీలు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూస్తామని అధికారులు భరోసా ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. అనంతరం అధికారులు తక్షణమే రెండు లారీలను ఏర్పాటు చేసి, మిగిలిన ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు చేపట్టారు. జనగాం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.

**తాండూరు డిసిఎంఎస్‌లో 15 రోజులుగా కొనుగోళ్లు లేవ్**

తాండూరు పట్టణంలోని డిసిఎంఎస్ కేంద్రంలో గత పదిహేను రోజులుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయని మల్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ ఆరోపించారు. అధికారులు కనీసం కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షి ంచకపోవడం దారుణమన్నారు. తేమ, తరుగు పేరిట ఒక బస్తాకు ఏకంగా 44 కిలోల తూకం వేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని, దీనివల్ల తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడా గన్నీ బ్యాగులు, లారీల కొరత కారణంగా ధాన్యం కేంద్రాల్లోనే మురిగిపోతోందని.. రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోయిందని రైతులు కన్నీరు పెట్టారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాండూరు డిసిఎంఎస్‌లో ధాన్యం కొనుగోళ్లను పునఃప్రారంభించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని రైతులు హెచ్చరించారు.



రైతుల ఆందోళనకు స్పందించి హుటాహుటిన జనగాం కొనుగోలు కేంద్రంలో సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

## రైతుల సహనాన్ని పరీక్షిస్తున్నారు

### ధాన్యం మద్దతు ధరకు కేంద్రం ఎందుకు సహకరించదు?

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మార్కెట్ అభివృద్ధికి రూ.3.89 కోట్లు మంజూరు



షాద్‌నగర్ యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, మే 27, ప్రభాతవార్త :** పెట్రోల్ ధరలు పెంచే సామాన్యుల నడ్డి విరిచారు.. సిలిండర్ల ధర పెంచి బడుగు జీవుల బతుకు భారంగా మార్చారు.. ఇప్పుడు బిజెపి నాయకులు ధాన్యం తడిసిపోయిందంటూ మార్కెట్ కు వచ్చి మొసలి కన్నీరు కార్చడం, రాజకీయాలు చేయడం హాస్యాస్పదమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో ప్రస్తుత పరిస్థితులను అధికారులు పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడగా తడిసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసినట్లు వాళ్లు ఎమ్మెల్యేకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం పలువురు రైతులు కొనుగోలుదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కోసం ఎప్పటి నుంచి అడుగుతున్నా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని, ధాన్యం కొనుగోలుకు కేంద్రం సహకరించడం లేదని, ఇక్కడ నాయకులు మాత్రం డ్రామాలు ఆడడం మొదలు పెడుతున్నారని, ఈ నాటకాలు ప్రజలకు అర్థం అయ్యాయని ధ్వజమెత్తారు. పెట్రోలు ధరలు ఇప్పటికి నాలుగు సార్లు పెంచారని, అదే మద్దతు ధర పెంచి ఉంటే బాగుండేది అని హితువు పలికారు. మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని కూడా పాతదర కంటే ఎక్కువగా కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. రైతులు అరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా మార్కెట్లో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి పాలకమండలితోను, మార్కెట్ కార్యదర్శి తోను ఆయన సమీక్ష నిర్వహించారు. ధాన్యం అమ్మకాలు కొనసాగుతున్నంతకాలం పాలకమండలి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. మార్కెట్లో రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు రూ.3.89 కోట్లతో సీసీ ప్లాట్ ఫాంలు, షెడ్ల నిర్మాణం వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పనులను త్వరితంగా చేపట్టాలని మార్కెట్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో ఫోన్ ద్వారా ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, సురేష్ గౌడ్, భరత్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, మార్కెట్ కార్యదర్శి ఎన్. శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు జితేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, రామచంద్రయ్య, చందు నాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కొంతమంది అలసత్వం / మాకు చెడ్డపేరు తెస్తోంది

- ◆మున్సిపాల్టీ అభివృద్ధికి రూ.218 కోట్లు ఇచ్చాం
- ◆అయినా పనుల నిర్వహణలో నత్తనడకేనా!
- ◆డ్రైయినేజీల నిర్మాణం సంగ సగం చేస్తే సరిపోతుందా
- ◆18 కాలనీలల్లోనూ ఒకేసారి పనుల కోసం తవ్వేశారు
- ◆రాకపోకలకు పట్టణం మొత్తం అవస్థ పడుతోంది
- ◆ప్రజాప్రతినిధులు సైతం దూషిస్తున్నారు
- ◆తీరు మార్చుకుని ప్రణాళికా బద్ధంగా పనులు చేయండి
- ◆అధికారులపై కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఫైర్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

**కొడంగల్, మే 27 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ ఛైర్మన్ నందారం ప్రశాంత్ కోరారు. బుధవారం మున్సిపల్, మండల స్థాయి అధికారులతో కడా కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాల్టీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో జాప్యం కారణంగా ప్రజలతో మాటలు పడాల్సి వస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపాల్టీ అభివృద్ధికి రూ.218 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తే కేవలం విద్యుత్ శాఖ అధికారుల అలసత్వం కారణంగా అవి ముందుకు సాగడం లేదని ఆరోపించారు. "మురుగు కాల్వల నిర్మాణ పనులు సగం సగం చేసి వదిలేయడమేమిటి?.. పూర్తి చేయకపోతే ప్రజలు ఇబ్బందులు పడరా? వెంటనే విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయించండి.. కాంట్రాక్టర్‌లు 18 కాలనీలలోనూ ఒకే సారి పనుల కోసం తవ్వేశారు..దీనివలన అందరికీ అవస్థగానే ఉంది..ప్రజాప్రతినిధులు సైతం దూషిస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా పనులు చేయండి" అంది దిశానిర్దేశం చేశారు. రోడ్డు వెడల్పు పనులు కొన్ని ప్రదేశాల్లో ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని కడా వెంకట్‌రెడ్డి అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుడు ఎండీ.ముస్తాక్ మాట్లాడుతూ అందరికి సమన్యాయం పాటించాలని, కొన్ని ప్రదేశాల్లో 48 ఫీట్లు మరికొన్ని ప్రదేశాల్లో 50 ఫీట్లు చొప్పున నిర్మాణాలను తొలగించడం సరికాదని సూచించారు. అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని, అందరికి సమన్యాయం చేయాలని కోరారు. అలాగే అంబేద్కర్ చౌరస్తా, వినాయక చౌరస్తాలో రోడ్డు వెడల్పు పనులు సైతం త్వరగా ప్రారంభించాలని అధికారులను కడా ప్రత్యే అధికారి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. అనంతరం మండలంలో నెలకొన్న ఇతరాత్ర సమస్యలు ఏవైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సర్పంచ్‌లను కోరారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళు, డబుల్‌బెడ్‌రూం పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబయ్యగౌడ్, పిసిసి ప్రతినిధి ఎండీ.యుసుఫ్, తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్

## కార్పొరేషన్ ఎన్నికల సమరానికి సిద్ధం కండి

**కాంగ్రెస్ నాయకులకు ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ దిశా నిర్దేశం**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మే 27, ప్రభాతవార్త:** రానున్న మల్కాజ్‌గిరి నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావా లని రాజ్యసభ సభ్యులు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ పార్టీ కోఆర్డినేటర్ అనిల్ కుమార్‌యాదవ్ పిలుపు నిచ్చారు. అదే విధంగా త్వరలో కాంగ్రెస్ పార్టీ కమిటీల ఏర్పాటు పూర్తి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలో ఉన్న ఎస్ఎస్ఆర్ గ్రాండ్ కన్వెన్షన్‌లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది.

**ఐక్యంగా పనిచేస్తాం**

ఈ సమావేశంలో ప్రధానంగ బిఎల్ఏల నియామకం, ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన, అదే విధంగా త్వరలో ఏర్పాటు చేయనున్న నూతన పార్టీ కమిటీల అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరు ఐక్యంగా కలిసి పనిచేస్తామని, నగర మున్సిపల్ కార్పోరేషన్స్‌ను ఎన్నికల్లో కాంగ్రెస్ కైవసం చేసుకుంటామన్న ధీమాను పలువురు వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగ రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయటానికి భవిషత్ కార్యచరణ సిద్ధం చేయాలని, కాంగ్రెస్ శ్రేణులను సిద్ధం చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా సమిష్టి కృషి చేయాలని నాయకులకు సూచించారు. డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించటానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు సమీర్, మిథున్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యులు ఎండి ముజీబుద్దీన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అద్యక్షులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబిపై ఆశతో..బాధితుల క్యూ

**తహసీల్దార్ కార్యాలయం వద్ద పడిగాపులు**
**ఎసిబి అధికారులు రాకపోవడంతో నిరాశ**
**రెవెన్యూ సిబ్బంది వేధింపులను మీడియా వద్ద ఏకరవు**

**శామీర్‌పేట, మే 27, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల తహసీల్దార్ సుచరిత ఎసిబి అధికారులకు పట్టుబడ్డారన్న సమాచారంతో రంగారెడ్డి జిల్లా మంచాల మండల భూ భాదితులు శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంకు విచ్చేసి తమ మండలంలో తహసీల్దార్‌గ గతంలో ఆమె పనిచేసి కోట్లాది రూపాయల విలువ గల భూమి రికార్డు లను మార్చి అవతవకలకు, అవినీతికి పాల్పడ్డారని బాధితులు పాండాల దశరథగౌడ్ తమ గోడును వెల్లడిస్తూ ఆరోపించారు.

మంగళవారం ఎసిబి అధికారులకు తహసీల్దార్ సుచరిత పట్టుబడ్డ సంగతి విదితమే. అయితే బుధవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు ఉండవచ్చని ఈ విషయాన్ని తెలుపటానికి మంచాల మండలం నుంచి బాధితులు విచ్చేసి తనకు జరిగిన అన్యాయాన్ని వారికి తెలుపాలని రాగా ఎసిబి అధికారులు లేకపోవటంతో స్థానిక విలేకరులకు భూ సమస్యను, తహసీల్దార్ రికార్డుల మార్చిన విషయాన్ని వివరించారు.



తహసీల్దార్‌పై అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు వివరిస్తున్న బాధితుడు దశరథగౌడ్

## బంగారం చెవికమ్మలు, వెండి కడియాల కోసం హత్య

**ఒంటరి మహిళపై కిరాతకం**

**చేవెళ్ల, మే 27, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వ్యక్తులు ఓ వివాహిత మహిళను అత్యంత దారుణంగా హత్యచేసిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈర్లపల్లి గ్రామ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీస్లు, బాదిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామైన ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఎరుకుల మైసమ్మ (48) గత 30 సంవత్సరాల క్రితం షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. అతను మృతి చెందడంతో కొడుకు సురేష్‌ను తీసుకుని తల్లి ఇంటికి వచ్చి ఉంటోంది. కొడుకు వివాహం జరగడంతో సొంత ఇల్లు నిర్మించుకుని వేరుగా ఉండడంతో, మైసమ్మ ధర్మసాగర్ గ్రామంలోనే అద్దెఇంట్లో ఒంటరిగానే ఉంటు గ్రామంలోనే వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తోంది. ఆయితే కల్లు, మద్యం సేవించే అలవాడు ఉంది. ఈనెల 26 సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. రాత్రి వరకు ఇంటికి రాలేదు.

మిగతా 2లో

## మహిళలను వేధిస్తే కఠిన శిక్షలుంటాయ్

**-జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.కృష్ణవేణి**

**వికారాబాద్, ప్రభాతవార్త :** ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో పాటు, ఇళ్లల్లో ఉండే మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.కృష్ణవేణి తెలిపారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శారీరక స్పర్శ, లైంగిక వేధింపులు, లైంగిక వ్యాఖ్యలు చేయడం, అశ్లీల చిత్రాలను చూపించడం, లైంగిక స్వభావం గల మాటల ద్వారా ఏదైనా అవాంఛనీయ సంఘటన, ప్రవర్తనకు సంబంధించి ఫిర్యాదులను పరిష్కరించడమే



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమశాఖ అధికారి బి.కృష్ణవేణి

మిగతా 2లో



పెద్దేముల్‌లో నిరవధిక సమ్మె చేస్తున్న వివోఏలు

## వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**పెద్దేముల్, మే 27, ప్రభాతవార్త:** వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసి కల్పించాలని మండల వివోఏల సంఘం అధ్యక్షులు భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలో వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాగ్యలక్ష్మి, కార్యదర్శి అనంతప్ప, కోశాధికారి క్రిష్ణయ్య మాట్లాడుతూ మండలంలో 37 మంది వివోఏలు (సెర్ప్) గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి అన్ని సర్వేలలో, ప్రభుత్వ కార్యక్రమాలలో మహిళలను సమీకరించడంలో కీలక పాత్రను పోషిస్తున్నామని అన్నారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. నెలకు రూ.20 వేల వేతనం ఇవ్వాలని, సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం రూ. 20 లక్షలు కల్పించి 58 జిఓను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏలు గౌరమ్మ, రాంచెంద్రి, నగేష్, అనంత, సురేష్, బాల్‌రాజ్, జగన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జెఏసి సభ నిర్వహణకు రూ.50 వేలు వితరణ

**కేశంపేట, మే 27 ప్రభాతవార్త :** ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో ఎవరి కులం ఎంతో వారి కంత వాటా అనే నినాదంతో షాద్‌నగర్ నియోజకవర్గంలో గురువారం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, అధ్యక్షుడు తోట్ల రాఘవేందర్ ముదిరాజ్, జిల్లా కోఆర్డినేటర్ రాకేష్ మహ రాజ్‌లు లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సభకు ఆహ్వానించి ఆర్థిక సహాయం కోరారు. దీనికి వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్ సభ నిర్వహణ కోసం తన వంతు సహాయంగా వెంటనే రూ.50 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజు హాజరుకానున్నారని తెలిపారు. సభను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, పురుషోత్తం మల్లేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చెవికమ్మలు, వెండి కడియాల కోసం హత్య

(మొదటి పేజీ తరువాయి)



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డిసిపి యోగేష్ గౌతమ్ సిఐ శ్రీధర్ భూపాల్

బుధవారం మధ్యాహ్నం సమయంలో చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామం పరిధిలో రోడ్డుపక్కన మైనమ్మ శవమై కన్పించింది. అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీస్లకు, మృతురాలు కుటంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో పోలీస్లు సంఘటన స్థలానికి చేరుకుని పోలీస్ డాగ్స్కడ్, క్ల్యూస్టంను రప్పించి హత్యకు గల కారణాలను పోలీస్లు సేకరిస్తున్నారు. బాగా ఆమె గొంతు కోసి కోసి ఆమె చెవికమ్మలు, రెండు కాళ్ల కత్తితో అతికిరతకంగా నరికి హత్య చేశారు. ఆమె చనిపోయిన తర్వాత ఆమె ఒంటిపై ఉన్న బంగారం చెవికమ్మలు, వెండి కడియాలనుగుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని పోలీస్లు గుర్తించారు. బంగారం, వెండి ఆభరణాల కోసమే హత్య చేసి ఉంటారని పోలీస్లు అనుమానిస్తున్నారు. కాగా మృతురాలు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్లు స్పష్టం చేశారు.

## మహిళలను వేధిస్తే కఠిన చర్యలుంటాయ్

(మొదటి పేజీ తరువాయి)

చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. బాధితులు 90 రోజుల్లో ఇంటర్నల్ కమిటీకి లేదా షీబాక్స్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ చట్టం ప్రకారం, 10 మందికి పైగా మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న చోట ఒక అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని. అంతర్గత ఫిర్యాదుల కమిటీ లేని చోట, ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ ఒక స్థానిక ఫిర్యాదుల కమిటీని ఉంటుందని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి ఈ చట్టం గురించి అవగాహన లేకపోవడం దాని వలన మహిళలు పని చేస్తున్న ప్రదేశంలో మహిళలపై కొన్ని కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి మహిళలు తాము పని చేస్తున్న ప్రదేశంలో ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు రావాలని, పనిచేస్తున్న ప్రదేశంలో. భయానికి, బెదిరింపులకు లొంగవద్దని సూచించారు. సవాళ్లను అధిగమించి, ముందుకు సాగాలని అన్నారు. వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. మహిళలకు భద్రత, రక్షణ, అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పించడం ద్వారా వారు అన్ని రంగాలలో రాణించి, పురోగతి సాధించడం జరుగుతుందన్నారు. మెప్మా కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ వ్యక్తుల చేత నిర్వహించబడుతున్న షాపింగ్ మాల్స్ లో కూడా లోకల్ కంప్లయింట్ కమిటీ యొక్క ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీకాంత్, మహిళ సాధికారత కేంద్ర సిబ్బంది వరలక్ష్మి ౖ, రాందాస్, మిషన్ వాత్సల్య సిబ్బంది ఆంజనేయులు, లక్ష్మణ్ ,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రాజు నాయక్, సఖి సిబ్బంది యశోద, సుమలత, మహిళా సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు కార్పొరేషన్‌లకు రూ.1,686.39కోట్లు

### -ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

### -ఉత్తర్వులు జారీచేసిన మున్సిపల్,అర్బన్‌డెవలప్‌మెంట్ శాఖ

**హైదరాబాద్, మే 27,ప్రభాతవార్త:**

నగర పరిధిలో ప్రభుత్వ ఆస్తులపై పెం డింగ్‌లో ఉన్న ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 2,217 ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన అసలు పన్ను, వడ్డీ కలిపి సుమారు 5,864 కోట్ల బకాయిలు ఉండగా, ప్రభుత్వం వన్ టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్) విధానంలో వడ్డీ, పెనాల్టీలపై 100 శాతం మాఫీ ప్రకటించింది. దీంతో అసలు పన్నురూ.1,686.39 కోట్లను మాత్రమే చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ఈ మొత్తాన్ని మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు చెల్లించడానికి పరిపాలన మంజూరు ఇస్తూ మున్సిపల్, అర్బన్ డవలప్‌మెంట్ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. జీహెచ్ఎంసికి 1,585.41, సిఎంసి 24.41, ఎంఎంసి 76.11 కోటాయించనుంది. నీలోఫర్ ఆస్పత్రి, ఉస్మానియా ఆస్పత్రి, ప్రజాభవన్, సచివాలయం, తదితర ప్రభుత్వ భవనాలకు సంబంధించిన ఆస్తిపన్ను బకాయిలు సైతం క్లియర్ అయినట్టు అధికారులు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి, 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం రూ.5,864.92కోట్ల బకాయిలకుగాను వడ్డీ, పెనాల్టీ మాఫీ తర్వాత మూడు కార్పొరేషన్లకు రూ.1,686.39కోట్లను ఆర్థిక శాఖ ద్వారా ప్రభుత్వం ఏడా దిలోపు సర్దుబాటు చేయాలని నిర్ణయించిం

## నేడు సీఎం చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

### - మైత్రివనం కూడలిలో కొనసాగుతున్న ఏర్పాట్లు

**జూబ్లీహిల్స్, మే 27, ప్రభాతవార్త:**

తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలా చాటిన విశ్వ విఖ్యాత నటసా ర్వ భౌముడు, ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దివంగత నంద మూరి తారకరా మారా వు జయంతిని పురస్క రించుకుని తెలంగాణ ప్రభుత్వం అమీర్‌పేట లోని మైత్రివనం కూడ లిలో ఏర్పాటుచేస్తున్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ప్రారంభోత్స వానికి సిద్ధమైంది. ఈ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ప్రభుత్వం సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 28న అమీర్‌పేటలోని మైత్రీవనం కూడలిలో తెలంగాణ ముఖ్య మంత్రి చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని లాంఛనంగా ఆవిష్కరించ నున్నారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్ల గడిచిన తర్వాత హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్న తొలి ఎన్టీఆర్ విగ్రహం ఇదే కావడం విశేషం.13 అడుగుల ఎత్తుతో ఈ కాంస్య విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటుచేయనున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన ప్రముఖ శిల్పి, కళారత్న డి. రాజ్‌కు మార్ ఉడయార్ రెండు నెలలపాటు శ్రమించి ఈ అద్భుత కాంస్య విగ్రహానికి



రూపకల్పన చేశారు. కాగా ఈ విగ్రహాన్ని కాట్రగడ్డ రమేష్ అందించారు. ఈ కూడలికి ఎన్టీఆర్ సర్కిల్‌గా నామకరణం చేయాలనే డిమాండ్లు ఇప్పటికే ముందుకొచ్చాయి. ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించిన పనులను ఇప్పటికే రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తదితరులు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, గడ్డం వెంకటస్వామి, మహ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, బండి రమేష్ తదితరులు ముఖ్యఅతిథులుగా విచ్చేయ నున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి.

# పూడూరులో పండ్ల మార్కెట్

### వెంటనే స్థల పరిశీలన చేయండి

### తహసీల్దార్‌కు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశం



మన్నెగూడ ఆగ్రోస్‌లో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, మే 27, ప్రభాతవార్త :** సేంద్రీయ వ్యవసాయంపై ప్రతిఒక్కరు అవగాహన కల్గి ఉండాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ ఆగ్రోస్‌లో రైతులకు 50 శాతం సబ్సిడిపై పచ్చిరొట్టె విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిగి నియోజకవర్గంలోని రైతులకు రూ.300 కోట్లు రుణమాఫీ చేసిందని వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. పూలు, పండ్ల మార్కెట్ ఏర్పాటుకు పూడూరులో స్థలాన్ని పరిశీలించాలని తహసీల్దారును ఆదేశించారు. నియోజకవర్గానికి 2వ విడతలో 2వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, అర్హులందరికి ఇప్పించే బాధ్యతను ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. మీర్జాపూర్, కండ్లపల్లి గ్రామాల్లో గతంలో తాను అందజేసిన ఇంటిస్థలాల్లో అపార్టుమెంట్లను నిర్మించి పేదలకు అందజేసేందజేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వం జూన్ 2వతేది నుండి రేషన్‌కార్డుదారులకు రూ.5లక్షల బీమా పథకం ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్లు తొలగించకుండా చూడాలని సూచించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా త్వరలో ప్రతి గ్రామ పంచాయతి అభివృద్ధికోసం నిధులను కేటాయిస్తానని, ఆ పనులను సమన్వయంతో చేసుకోవాలని పార్టీ కార్యకర్తలకు వివరించారు. అనంతరం పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ భూపతిరెడ్డి, తహశీల్దారు విజయ కుమార్, ఎంపిడిఓ పాండు, ఎఓ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సురేందర్, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, మండల పార్టీ నాయకులు అజీంపటేల్, చిన్న నారాయణ, అబ్రహం, అబ్బాస్, శేఖర్‌గౌడ్, చెన్నయ్యగౌడ్, శ్రీశైలంగౌడ్, అనంతరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావసరాల మేరకు తాగునీటి సరఫరా పెంచాలి

**ఘట్‌కేసర్ రూరల్, మే 27, ప్రభాతవార్త:** పోచారం డివిజన్ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కారించాలని కోరుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్‌రెడ్డి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తాకు బుధవారం వినతి పత్రం అందజేశారు. పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ, లక్ష్మీ నర్సింహ కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలలో తాగునీటి సరఫరా తక్కువగా ఉందని వెంటనే అవసరాలకు తగ్గట్టు తాగునీటి సరఫరా పెంచాలని కోరారు.

అవసరమైన చోట్లకు ట్యాం కర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని కమిషనర్‌కు సూచిం చారు. రానున్న వర్షాకాలంలో వరదనీటి మళ్లింపు పనులను వేగవంతం చేయాలని కోరారు. డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ మిరాళం కుంటలోకి వచ్చే వరదనీటి మళ్లింపు, బంధం కుంట వరద నీటి మళ్లింపు, మేధా కంపెనీ వద్ద వరదనీటి మళ్లింపు, నారపల్లి మెక్‌డోనాల్డ్ వద్ద వరద నీటి మళ్లింపు పనులను వేగవంతం చేయాలని కోరారు.

మున్సిపల్ వాహనాల మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, అన్నోజిగూడ డంపింగ్ యార్డును ఇతర ప్రాంతానికి తరలించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు రాష్ట్ర గిరిజన నాయకులు జితేందర్ నాయక్, సంతోశ్ నాయక్‌లు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## సిద్ధాపూర్‌లో చెత్త గుట్టలు కట్టనివ్వం

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కొత్తూరు, మే 27, ప్రభాతవార్త :** సిద్ధాపూర్ భూముల్లో చెత్త గుట్టలు కట్టనివ్వం, అవసరమైతే అఖిలపక్షంతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. కొత్తూరు మండల కేంద్రం లోని పాపిరస్ రిసార్ట్‌లో బుధవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. రైతుల భూములను పరిశ్రమలు, ఉపాధి అవకాశాల పేరుతో సేకరించి ఇప్పుడు చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వారిని మోసం చేయడమేనని మండి పడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిశ్రమల అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతోనే భూసేకరణ చేపట్టామని తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన తర్వాతే వాటిని టీజీఐఐసీకి అప్పగించామని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పరిశ్రమల స్థానంలో చెత్త డంపింగ్ యార్డ్ ప్రతిపాదించడం దురదృష్టకరమని విమర్శించారు. ఉపాధి కల్పించలేకపోతే రైతుల భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల పరిసర గ్రామాలు తీవ్ర కాలుష్యానికి గురవుతాయని, సమీపంలోని ఎస్టీ గురుకుల పాఠశాలలు, జేపీ దర్గా, పీ అండ్ జీ వంటి బహుళజాతి పరిశ్రమలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, పార్టీ సీనియర్ నేతలు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మెండే కృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వద్దే బాలయ్య, వద్దే మహేష్, మాజీ కౌన్సిలర్లు నరసింహ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, గోపాల్ గౌడ్, నేతలు గోవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మిట్టు నాయక్, గోపాల్ నాయక్, కళ్ళెం నరసింహారెడ్డి,, ఓం ప్రకాష్, కడాల శ్రీశైలం, రవి నాయక్, శ్రీను చారి, వెంకటేష్ సిటీకేబుల్, జోగు బాలరాజు, కుమ్మరిగూడ వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్, లక్ష్మయ్య, దన్నాడ జంగయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**నేరేడ్ మెట్, మల్కాజిగిరి కమిషనరేట్ , మే 27 ,ప్రభాతవార్త :** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ప్రజల భద్రత, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించే లక్ష ్యం తో నిర్వహించిన మీ సురక్ష కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందనను రాబట్టింది. నేరేడ్మెట్ పోలీసుల ఆధ్వర్యంలో సాయినా థపురంలోని ప్రశాంత్ గార్డెన్‌లో నిర్వహించిన ఈ అవగాహన సమావేశానికి పలు కాలనీలు, అపార్ట్‌మెంట్‌లకు చెందిన మహిళలు, యువత అధిక సంఖ్యలో హాజర య్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కా జిగిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సి న అవసరం ఉందన్నారు. మీ సురక్ష యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను వేగంగా సంప్రదిం చవచ్చని, మహిళల భద్రత కోసం యాప్‌లో ప్రత్యేక సౌక ర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అజ్ఞాత ఫోన్ కాల్స్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు.

## షాద్‌నగర్‌కు ఎనిమిది మెట్రో బస్సులు

**షాద్‌నగర్, మే 27, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రజలకు మెరుగైన రవాణా ప్రయాణ సౌకర్యాలను కల్పించేందుకు ఎల్లప్పుడూ సంసిద్ధంగానే ఉంటామని షాద్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బస్టాండ్ ఆవరణలో నూతనంగా షాద్ నగర్ డిపోకు మంజూరైన 8సిటీ మెట్రో బస్సు సర్వీ సులను హైదరాబాద్ శంషాబాద్ చేవెళ్ల లాంటి పలు రూట్లలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు పట్టణ మార్గానికి ఆర్టీసీ సర్వీసు సేవలు అందేలా చేయడమే లక్ష ్యంగా ఉన్నామని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు వెళ్లి వచ్చేలా చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్టీసీ డీఎం ఉష ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ రాజు నాయక్, దిలీప్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, మురళీ మోహన్ (అప్పి), కో ఆప్షన్ సభ్యురాలు ఉషారాణి, ముబారక్ అలీ ఖాన్, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి అంబటి ప్రభాకర్, శ్రీశైలం గౌడ్, చందు నాయక్, మహమ్మద్ ఇబ్రహీం, కరుణాకర్ ,నాగమణి, మంజుల, మంగ అశోక్, రవితేజ, నీరటి వాసు, షఫీద్దిన్, జాంగరీ రవి, జగదీష్ మహమూద్ , శంకర్, తుపాకుల శేఖర్, బాబు నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న టిఆర్ఎస్ పార్టీ నేతలు

## 30న మొయినాబాద్‌కు కవిత రాక

**మొయినాబాద్, మే 27, ప్రభాతవార్త :** విద్య, వైద్యం తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే టీఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు అన్నారు. బుధవారం నాడు మొయినాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న ప్రారంభమైన జెండా పండుగ జూన్ 20 వరకు కొనసాగుతుందన్నారు. 30న మొయినాబాద్ లో నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రానున్నారని చెబుతూ.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపికు చెందిన నాయకులు, కార్యాకర్తలు తమ పార్టీలో చేరనున్నారని చెప్పారు. పార్టీ కోసం కష్టపడే వాళ్లకు సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ మండల ఇంచార్జి ఎండీ అన్వార్ ఖాన్, మేకగూడెం బిక్షపతి, తెలంగాణ జాగృతి బీసీ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్, మున్సిపాలిటీ నాయకులు షేక్ మహ్మద్ నూర్ భాయ్, జాగృతి మండల అధ్యక్షులు సంగేరి నాగేష్, యూత్ అధ్యక్షులు పవన్, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## సబ్సిడీలను సద్వినియోగం చేసుకోండి

**కేశంపేట, మే 27 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం కేశంపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశం మందిరంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏపీఎం కవిత నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు, గ్రామాలు సాధికారత సాధిస్తాయని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సహాయాన్ని, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా రుణాల పంపిణీ మహిళా సంఘాల బలోపేతానికి స్వయం ఉపాధి మార్గాల కోసం బ్యాంకు లింకేజీ రుణాల గుర్తింపు ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం 2026 -27 సంవత్సరానికి సంబంధించి మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉదయ, ఏపీఎం కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ దివ్య సింగ్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ౖ, గీత వివోలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## నెహ్రూ జీవితం ప్రతితరానికి ఆదర్శం

**షాద్‌నగర్, మే 27, ప్రభాతవార్త :** దేశం కోసం.. దేశ స్వాతంత్రం కోసం ఉన్న ఆస్తులు వదులుకొని జైలు జీవితం గడిపాడు.. దేశానికి వెలలేని ఆస్తులను సంపాదించి పెట్టాడు.. ప్రధాని మోదీ ఇప్పుడు అమ్ముకుంటున్న ఆస్తులు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ సృష్టించినవేనని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పండిత్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసమే జీవిస్తుందని చెప్పడానికి పండిత్ నెహ్రూను మించిన ఉదాహరణ ఇంకొకటి లేదని ఆయన అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి ఆణిముత్యాలను దేశానికి ఇచ్చారని, వాళ్ల కుటుంబం మొత్తం దేశసేవకే అంకితం అయ్యారని గుర్తు చేశారు. రాజకీయంగా పండిత్ నెహ్రూ జీవితం ప్రతితరానికి ఆదర్శమైన అని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం నందమూరికి నివాళి

**షాద్‌నగర్, మే 27, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో వర్చువల్‌గా నాయకులు కార్యకర్తలు తిలకించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని షాద్ నగర్ పట్టణంలో గల మా కన్వెన్షన్ హాల్లో ఏర్పాటుచేసిన వర్చువల్ కార్యక్రమానికి పార్లమెంటు పరిధిలోని షాద్ నగర్, కొడంగల్, పాలమూరు, నారాయణపేట, దేవరకద్ర, జడ్చర్ల, మక్తల్, పాలమూరు రూరల్ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు అదే విధంగా తెలంగాణ మేత పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు తదితర నేతల ప్రసంగాలను వర్చువల్‌గా విన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం నందమూరి తారక రామారావుకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర రెడ్డి, కుమార్ గౌడ్, గంధం ఆనంద్, వెంకటయ్య గౌడ్, అనుమారీ వెంకటయ్య, కొడంగల్ నేతలు అచ్యుతారెడ్డి, శేఖర్, అమృతా రెడ్డి, పాలమూరు నుండి బాలప్ప, శేఖర్ రెడ్డి, సాయన్న గౌడ్, వెంకటయ్య సాగర్ నారాయణపేట నుండి రాములు యాదవ్, మొగులప్ప, ఓం ప్రకాష్, దేవరకద్ర నుండి జనార్దన్ నాయుడు కిషన్ నాయక్ యాదిరెడ్డి నరేష్ జడ్చర్ల నియోజకవర్గం నుండి వెంకటేశ్వర్లు రాజేష్ కుమార్ బోయ శీను పాలమూరు రూరల్ నుండి నాగలింగం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే ధ్యేయంగా..నిఘా

### రూ.5 లక్షల సొంత ఖర్చుతో 35 సిసి కెమెరాలు

### ఆదర్శనీయంగా మహిళా కౌన్సిలర్ జయలక్ష్మి సేవలు

**షాద్‌నగర్, మే 27, ప్రభాతవార్త :** ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 35 సీసీ కెమెరాలు.. కాలనీ చుట్టూ రక్షణ కవచంగా ఏర్పాటు చేశారు.. ఇది ప్రభుత్వం మంజూరు చేసినవి కాదు.. దాతలు ఇచ్చిన సొమ్ము కాదు.. సొంత డబ్బుతో ఒక మహిళా కౌన్సిలర్ అందిస్తున్న సేవ.. అవును ..పట్టణంలోని 16వ వార్డులో ప్రధానమైన క్రిస్టియన్ కాలనీలో కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి ౖ ఒగ్గు కిషోర్ దంపతులు తమ సొంత ఖర్చు రూ. ఐదు లక్షలు వెచ్చించి అంతటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దొంగల బెడద నివారణ, నేరాల నిరూపణలో పోలీసులకు సహకారంగా వీటిని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు ఎప్పటినుంచో చెబుతున్నారు. దానిని పాటిస్తూ కౌన్సిలర్ జయలక్ష్మి ౖ ముందడుగు వేసి ఒకేసారి సీసీ కెమెరాలు కాలనీ మొత్తం ఏర్పాటు చేయడం సర్వత్ర ప్రశంసలు అందుకుంటుంది. ముఖ్యంగా మహిళా రక్షణ ఎంత అవసరం గుర్తించి మహిళలను దృష్టిలో ఉంచుకొని ఒక మహిళా కౌన్సిలర్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అభినందనలు అందుకుంటుంది. ఎవరైనా ఎన్నికల వరకు మాత్రమే సొంత డబ్బులు ఖర్చు పెడతారు. కొంతమంది అయితే ఖర్చు పెట్టమని పార్టీ ఇచ్చిన ఫండు కూడా లోపలేసుకుంటారు. కానీ జయలక్ష్మి ౖ కిషోర్ దంపతులు మాత్రం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కోసం, దాతల కోసం ఎదురు చూడకుండా వీటిని ఏర్పాటు చేయడం విశేషం. దీనికోసం అతిథులను పిలిచి ఆర్భాటం చేయకుండా కేవలం కాలనీవాసుల సమక్షంలో తామే ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం విశేషం. కాలనీని పూర్తిగా రక్షణలో ఉంచడమే లక్ష ్యంగా ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఒగ్గి కిషోర్ దంపతులు తెలిపారు. ఎన్నికలకు ముందే ఇందుకోసం కాలనీవాసులకు హామీ ఇచ్చామని, ఇప్పుడు ఇచ్చిన హామీని ఇలా నెరవేర్చుకుంటున్నామని వారు వెల్లడించారు. కాలనీలో సీసీ కెమెరాలతో ఏర్పాటు పట్ల కాలనీవాసులు, పెద్దలు, యువకులు ఒగ్గు కిషోర్ దంపతులను అభినందించారు. అన్ని కాలనీలలో ఇలాగే చేస్తే ఎంతో బాగుంటుందని పలువురు పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాతూరి వెంకట్రావు, పార్థసారథి సాయన్న టీచర్, స్వరాజ్ బాబు, మోయిన్, సలీమ్ రమేష్, మధుసూదన్ చారి, అబ్దుల్ రాబోయే జామి, పర్థ సారధి,గోపాల్ స్వామి, సలీమ్, ఆంజనేయులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



సిసి కెమెరాల ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ దంపతులు

## బక్రీద్ వేళ..భారీ బందోబస్తు

**చార్మినార్,మే 27 ప్రభాతవార్త :**

బక్రీద్ పండుగ సందర్భంగా హైదరబాద్ పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేశారు.ముస్లింలు గురువారం బక్రీద్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించనున్నారు. సాలార్‌జంగ్ మ్యూజియం రహదారి, కిల్వత్ గ్రౌండ్, మొగల్‌పుర, కిషన్‌బాగ్, జహానుమా, తాడ్‌బన్‌తో పాటు పలు ప్రాంతాలలో ప్రత్యేక టెంట్‌లు ఏర్పాటు చేసి వ్యాపారులు మేకలు, గొర్రెలు విక్రయించారు. ధరలు విపరీతంగా పెరిగినప్పటికి బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు మేకలు, గొర్రెలు ఖరీదు చేశారు. పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న చారిత్రక మీరాలం ఈద్గాలో వేలాది మంది ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించనున్నారు.



## మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

**ఆమనగల్లు, మే27, (ప్రభాతవార్త):** మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావనగా ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ప్రభుత్వం ద్వారా, మెప్మా, స్త్రీనిధి ద్వారా వడ్డీలేని రుణాలు అందిస్తున్నదని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. బ్యాంకుల రుణాలను సక్రమంగా చెల్లించి పెద్ద మొత్తంలో మరిన్ని రుణాలు అందిపుచ్చుకుని మహిళా సంఘాలు బలోపేతం కావాలని సూచించారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం స్వయం సహాయక సభ్యుల ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్యాంటీన్ నిర్మాణానికి బుధవారం చైర్మన్ పత్యనాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారిలు భూమిపూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందన్నారు. వడ్డీలేని రుణాలతోపాటు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందిస్తున్నాయని చైర్మన్ పత్యనాయక్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ రాఘవేందర్‌రెడ్డి, మెప్మా మేనేజర్ ఆంజనేయులు, కౌన్సిలర్లు ఎర్రవోలు మహేశ్, మొక్తాల వెంకటయ్య, అనుమూల రమేశ్, నాగిళ్ల జగన్, దుడ్డు ఆంజనేయులు, కోఆప్షన్ మెంబర్లు చుక్కా అల్లాజీగౌడ్, ఖాదర్, ఆర్పీలు తదితరులు ఉన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ పత్యనాయక్

**ఆమనగల్లు, మే27, (ప్రభాతవార్త):** ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆమనగల్లు చైర్మన్ నేనావత్ పత్యనాయక్ అన్నారు. దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ఆయన తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ రాఘవేందర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి చైర్మన్ పత్యనాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, అధికారులు హాజరైనారు. ఈమేరకు పలు అంశాలపై చర్చించారు. పట్టణంలో త్రాగునీటి సరఫరా, మురుగుకాల్వల నిర్మాణాలు, వీధిలైట్లు ఏర్పాటు, డస్టుబిన్‌ల కొనుగోలు వంటి వాటిపై చర్చించి ఆమోదించారు. వార్డుల వారీగా ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని చైర్మన్ పత్యనాయక్ కౌన్సిలర్లకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మొక్తాల వెంకటయ్య, పాంశెట్టి రాము, రమేశ్, ఆంజనేయులు, జగన్, భాగ్యలక్ష్మి, అనూష, సునీత, అనిత, నిరంజన్, ధోళి, చుక్కా అల్లాజీగౌడ్, కండె సీతారాములమ్మ, ఖాదర్, హాలీమబేగం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు

## భూపతి సువర్ణ మృతి

**యాచారం, మే27, ప్రభాతవార్త:** సామాజిక సేవ మహిళ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే యాచారం మండల మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు భూపతి సువర్ణ మంగళవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. యాచారం మండలం నంది వనపర్తి గ్రామానికి చెందిన భూపతి సువర్ణ బుగ్గరాములు దంపతులు. సువర్ణ యాచారం మండల సమైక్య అధ్యక్షురాలుగా పనిచేస్తూ గ్రామంలో మండలంలో మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారు. సామాజిక స్పృహతో మహిళలను చైతన్య పరచడంలో ముందుండేవారు. సామాజిక వర్గంలో మహిళా అధ్యక్షురాలుగా పనిచేస్తూ వారి సామాజిక వర్గానికి రావలసిన నిధుల కోసం కర్తవ్యం బాధ్యతలపై చైతన్య పరుస్తూ ముందుకు సాగేవారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తూ విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తమ సామాజిక వర్గానికి నిరంతరం చైతన్యం కోసం కృషి చేసేవారు. సువర్ణ అంతిమ సంస్కారాల కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్, సర్పంచ్ విజయకుమార్, నాయకులు కొంగల జోగి రెడ్డి, మూడెడ్ల వెంకట్ రెడ్డి, మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ జెనిగ శ్రీశైలం, నాయకులు తేలగమల రవీందర్ ,గోరటి వెంకటేశం, చిక్కుడు గుండాలు, బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. సువర్ణ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయల నెలకొన్నాయి. వివిధ సంఘాలవారు సువర్ణ పార్థివ దేవానికి పూలమాలలతో నివాళులర్పించారు.

### రోడ్డుపై పడ్డ చెట్లను తొలగించిన సర్పంచ్

**తలకొండపల్లి ,మే 27 ,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన గాలివాన వర్షానికి రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. గ్రామానికి వచ్చే రహదారిపై చెట్లు విరిగిపడడంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం ఉదయం జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్ విరిగిపడ్ల చెట్లను దగ్గర నుండి షాప్ చేయించారు. జెసిపి గ్రామస్తుల సహకారంతో విరిగిన చెట్లను దగ్గరుండి తీయించడంతో గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రతి గ్రామంలో మౌలిక సవతులు కల్పిస్తాం

**షాబాద్, మే 27, ప్రభాతవార్త :** గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హైతాబాద్ తాండలో నూతనంగా వేసిన బోరును గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచ్ క్రరోళ్ల శాంతమ్మ యాదయ్యలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో మౌళిక సవతులు కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడుతుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేంద్రరెడ్డి, స్వరూపమహేందర్ గౌడ్, మాజీ సర్పంచులు ఖాజా మియా, అంజనేయులు, వార్డు సభ్యులు రవి, సత్తయ్య, శేఖర్, లక్ష్మయ్య, నాయకులు శ్రీనివాస్డి, రాజు, వెంకట్ రెడ్డి, శ్రీరాములు, గౌస్ పాషా, శ్రీనివాస్, దేవులానాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీధర్, చంద్రా రెడ్డి, కృష్ణ, శేఖర్, వెంకట్ రెడ్డి, కిషోర్ నాయక్, పాల్గొన్నారు.



హైతాబాద్‌తాండలో మంచినీటి బోరును ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసుల విస్తృత తనిఖీలు



అంతారంలో ఈగల్ టీం, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపడుతున్న పోలీసులు

**షాబాద్, మే 27, (ప్రభాతవార్త :** మాదకద్రవ్యాల నిర్మూలన కోసం తెలంగాణ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని ఈగల్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు, షాబాద్ పోలీసులు కలిసి బుధవారం షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతారం, సంకెపల్లి గూడ గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అనుమానాస్పద ప్రాంతాలు, వ్యక్తులపై ప్రత్యేక సోదాలు నిర్వహించడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. షాబాద్ సీఐ కాంతారెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రజల సహకారం ఉంటేనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామస్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై సతీష్, ఏఎస్సై రామ్ లాల్, ఈగల్ టీం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌కు అడ్డుగా డబ్బాలు

**మేడ్చల్, మే 27, ప్రభాతవార్త :** గుండ్ల పోచంపల్లి డివిజన్ 299 లో నారాయణ చెరువు కట్ట దగ్గరలో రోడ్డు పక్కనే గల ట్రాన్స్‌ఫార్మర్ ఇరుపక్కల డబ్బాలు ఉండటంతో అవసరమైన సమయంలో అక్కడికి పోవడానికి వీలు లేకుండా పోయిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన కూరగాయల షాపులకు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక షెడ్లను ఇటీవలనే టౌన్ ప్లానింగ్ సిబ్బంది పూర్తిగా నేలమట్టం చేరారు. కానీ అక్కడే ఉన్న ఒక డబ్బాను మాత్రం ఇప్పటి వరకు సిబ్బంది తొలగించలేదు. అదే విదంగా పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ముందు ఏర్పాటు చేసిన డబ్బాలను తీసివేయలేదు. దీంతో రోడ్డు ముందు ఈ డబ్బాలు ట్రాన్స్‌ఫార్మర్‌కు అడ్డుగా ఉండటంతో ఎప్పుడైనా మరమ్మతులుకు గాను, కాలిపోయినా, చెడిపోయినా ఆ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లేందుకు కనీసం దారి లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ముందున్న డబ్బాలను పూర్తిగా తొలగించి దారి ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న డబ్బాలు



వర్షానికి ధ్వంసమైన రోడ్డు

# భారీ వర్షానికి తిరుమలాపూర్ రోడ్డు ధ్వంసం!

**దౌల్తాబాద్, మే 27, ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నిన్న కురిసిన భారీ వర్షానికి పూర్తిగా కొట్టుకుపోయింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, నాణ్యతా లోపంతో కేవలం నెలల క్రితం వేసిన కొత్త రోడ్డు కాస్తా మొదటి వర్షానికే పగిలిపోయి కంకర తేలింది. రోడ్డు పెద్ద ఎత్తున కోతకు గురికావడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించి ప్రయాణం ప్రమాదకరంగా మారింది. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేసిన కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకొని, మళ్లీ నాణ్యమైన రోడ్డు వేయించాలని స్థానికులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళల రక్షణ కోసం అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 27, ప్రభాతవార్త:** ఉద్యోగ ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను నివారించటం ప్రతి సంస్థ ముఖ్య బాధ్యత అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితారామచంద్రన్ స్పష్టం చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా భద్రత-రక్షణ వారోత్సవాలును పురస్కరించుకుని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోష్ చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ విచ్చేసిన రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్య దర్శి అనితారామచంద్రన్ మాట్లాడుతూ మహిళలకు సురక్షితమై, గౌరవ ప్రదమైన సమానత్వంతో కూడిన పని వాతావరణం కల్పించేందుకు ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ ఎట్ వర్క్ ప్లేస్ యాక్ట్-2013 చట్టం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె వివరించారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (ఐసిసి) ఏర్పాటు చేయటం తప్పనిసరి అని సూచించారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. మహిళల ఫిర్యాదులను గోప్యంగా పరిష్కరించే విధంగ కమిటీ పనిచేస్తుందన్నారు. చట్టం మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తుందన్నారు. ఉద్యోగ ప్రదేశాల్లో ఉద్యోగులు పరస్పర గౌరవం, క్రమశిక్షణ, సమానత్వం పాటించటం ద్వారా ఆరోగ్యకరమైన పని వాతావరణం ఏర్పడుతుందని అనితారామచంద్రన్ పేర్కొన్నారు. మహిళలకు మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం, ఆ చట్టం అండగ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ అవగాహన సమావేశంలో ఎస్‌సిపిసిఆర్ కమిషన్ సభ్యులు చందన, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమలదేవి, సిడిపిఓలు రేణుక, స్వాతి, జిల్లా అధికారులు, డిసిపియూ టీమ్ సభ్యులు, సూపర్‌వైజర్లు, సఖిటీమ్ సభ్యులు, మహిళా ఉద్యోగులు, రిసోర్సు పర్సన్‌లు గోపికృష్ణ, స్వాతి మహంతి, కృష్ణ, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న .రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితారామచంద్రన్, పాల్గొన్న అధికారుల దృశ్యం

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో పేదలకు భరోసా

**షాబాద్, మే 27, ప్రభాతవార్త :** ఆడపిల్లల పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు పడే కష్టాన్ని కళ్లారా చూసిన సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు కళ్యాణలక్ష్మీ ్మ, షాదీముబారక్ తో భరోసా ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం షాబాద్ మం డల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 38 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ ్మ, షాదీముబారక్, 31 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, పీఏసీఎస్ కార్యాలయం వద్ద రైతులకు సబ్సిడిపై జిలుగ, పచ్చిరొట్టె విత్తనాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్దార్నగర్ ఏఎంసీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభ్యున్నతికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉచిత బస్సు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుంతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. త్వరలోనే కొత్త పెన్షన్లు సీఎం రేవంత్రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలోనే బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపిడివో అపర్ణ, డిప్యూటీ తహసీల్దార్ మధు, ఏవో దండెం విజయచంద్ర, పీఏసిఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, వైస్ చైర్మన్ మల్లేష్,

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి :బిఆర్ఎస్

**వరిగి, మే 27, ప్రభాతవార్త :** అకాలవర్షానికి తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా మద్దతు ధరకు కొనాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గోనేసంచులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మిల్లుల లో అన్ లోడింగ్ వేగాన్ని పెంచి , కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎక్కువ రోజులు వేచి ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తూ, పరిగి లో రైతుల సమస్తలను తెలుసుకున్నారు.. వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ,మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, సర్పంచులు మాణిక్యం, రామచంద్రయ్య, కౌన్సిలర్లు జాక్ రవికుమార్, తాహెర్ అలీ, ఆనెం ఆంజనేయులు, నరేష్ యాదవ్, నాయకులు జంగయ్య, సేవియా నాయక్ పాల్గొన్నారు .



ధాన్యాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేతలు

## సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఒకు విఒఎల వినతి

**మోమిన్‌పేట్, మే 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం తమ సమస్యలను తక్షణమే పరిస్కరించాలని మోమిన్‌పేట్ మండల ఐకెపి వీఓఏ లు మండల అభివృద్ధి అధకారిణి సృజనా చైతన్య కు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. బుధవారం మహిళా పమాఖ్య కార్యాలయ ఆవరణలో ఐకెపి విఓఏ లు 11వ, రోజు సమ్మె నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల వీవోఏ ల సంఘం అధ్యక్షురాలు పవిత్ర మాట్లాడుతు గ్రామీణ పాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్వహణకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్షం చేస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్నా, కనీసం తమ సమస్యలను పరిస్కరించకుండా కేవలం మాటలతోనే కాలం వెళ్లదీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీఓఏ లకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలని, తదితర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతు తమ న్యాయమైన డిమాండ్ల కొరకు సంబందిత పై అధికారుల దృష్టికి తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వీఓఏలు మల్లేశం, పోచమ్మ, రేశ్మ, శశికళ, రిబుకా, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, మే 27, ప్రభాతవార్త:** అప్పులబాధ, చెడువ్యసనాలతో మనస్థాపం చెంది ఓవ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ డివిజన్ ఎన్ఎఫ్‌సీనగర్ పరమేశ్వరీనగర్‌లో ఉంటున్న ఉప్పల రవీందర్ (41) బుధవారం తన ఇంట్లో బెడ్‌రూమ్‌లో సీలింగ్‌ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు సమాచారం రావడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు రవీందర్ పరాస్ ఎల్రక్టానిక్స్ కంపెనీలో అటెండర్‌గా పనిచేసేవాడని గత కొంతకాలంగా చెడు అలవాట్లకు బానిసై ఇంట్లో బంగారాన్ని తాకట్టు పెట్టడంతో పాటు పెద్దమొత్తంలో అప్పులు చేశాడు. వేసవి సెలవులు కావడంతో అతని భార్య స్నేహలత, పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది. మంగళవారం రాత్రి భార్యతో ఫోన్‌లో మాట్లాడిన రవీందర్ బుధవారం ఉదయం ఆమె ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదని తెలిపారు. అనుమానం వచ్చిన భార్య స్థానికంగా ఉన్న తన బావ మహేశ్‌ను ఇంటికి వెళ్లి చూడమని చెప్పడంతో అతను వెళ్లి చూడగా ఉరివేసుకొని మృతిచెందాడు. ఆర్థిక ఇబ్బందులు, వ్యసనాల వల్ల డిప్రేషన్‌కు లోనై రవీందర్ ఆత్మహత్య చేసుకున్నాడని భార్య స్నేహలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు.



తండావాసులతో ప్రమాణస్వీకారం చేస్తున్న సర్పంచ్ శీను నాయక్

## బాల్య వివాహాలు నిషేధిస్తామని ప్రమాణం

**తలకొండపల్లి, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు తండాలలో నిరక్షరాస్యులు అధికంగా ఉండడంతో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇకపై ఎవరూ బాల్య వివాహాలు చేయొద్దని కోరుతూ మంగళవారం నాడు తండాకు చెందిన సర్పంచ్ తాండాకు చెందిన గిరిజనులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా తల కొండపల్లి మండల పరిధిలోని ఫుల్ సింగ్‌తండాలో గ్రామ సర్పంచ్ పాత్లవత్ శ్రీనివాస్ నాయక్ గిరిజనులతో కలిసి సమావేశం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేధించిందని ప్రతి ఒక్కరు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని, ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన వారికి పెళ్లిళ్లు చేయాలన్నారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా అనేక ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని, ఆరోగ్య సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తండావాసులకు బాల్య వివాహాలు నిషేధిస్తామని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ సురేష్, గ్రామ కార్యదర్శి శీను అంగన్వాడి టీచర్ పాత్ర లలిత భారతి కవిత ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తీర్చాలని వివోల ధర్నా

**తలకొండపల్లి, మే 27, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు తమ సమస్యలు తీర్చాలని కోరుతూ గ్రామ వివోలు మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని వివోలతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుందని, తమకు సరిపోను వేతనాలు ఇవ్వకుండా అదనపు పనులను కట్టబెడుతుందని వారు ప్రభుత్వంపై విమర్శించారు. తమకు నెలకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని, గ్రామంలో పనిచేస్తున్న వివోలందరినీ సేర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగులకు అందజేసే అన్ని సదుపాయాలు తమకు అందే విధంగా చూడాలని సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతిపత్రం అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వివోల సంఘం నాయకులు, సిఐటియూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన కాంగ్రెస్ నాయకులు

**తలకొండపల్లి, మే 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను మంగళవారం నాడు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసి రాష్ట్ర ప్రభుత్వంచే వచ్చే నిధులను బిసిలు అందరికీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్‌ద్వారా స్వయం ఉపాధి కొరకు పథకాలు అందేవిధంగా చూడాలని ఈ సందర్భంగా వారు చైర్మన్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రవీందర్ యాదవ్, శ్రీనివాస్, ఆ జిమ్, షాబుద్దీన్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి, మే 27, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన అనుపటి వెంకటయ్య45, అనారోగ్యానికి గురై బుధవారం మృతి చెందాడు. అనుపటి వెంకటయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మృతి చెందడంతో స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోటేశ్వర్ వెంకటేష్ యాదవ్ ,సల్మాన్ అమిర్ దీప్లా నాయక్ తదితరులు ఉన్నారు.

బిజెపి ఆధ్వర్యంలోతలకొండపల్లి మండల కేంద్రంలో పోతుగంటి చంద్రయ్య ఇటీవల మృతి చెందడంతో స్థానిక బిజెపి నాయకులు పరామర్శించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు, అనిల్ , శేఖర్ గౌడ్, ఈసారి రమేష్, కృష్ణ ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

**తలకొండపల్లి, మే 27, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ తెలంగాణ రాష్ట్ర బోయ కార్పొరేషన్‌గా నియమితులైన బోయ నాగేష్‌ను కలిశారు. హైదరాబాదులోని చైర్మన్ కార్యాలయంలో నాగేష్‌ని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ నాగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో నూతనంగా వాల్మీకి( బోయ) కులాల మేలు కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించడం ఎంతో శుభ పరిణామం అని వారి హక్కుల కోసం కార్పొరేషన్ పనిచేస్తున్నది అని వారికి హామీ ఇచ్చారు.

### మొక్కలు అమ్మిన రైతులకు మొదటి విడత డబ్బులు విడుదల

**తలకొండపల్లి, మే 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రములో మొక్కజొన్న అమ్మిన రైతులకు మొదటివిడతగా డబ్బులు విడుదల చేశారు. బుధవారం నాడు హైద్రాబాద్ లోని రాష్ట్ర మంత్రి ఆధ్వర్యంలో మండలానికి చెందిన రైతులకు చెక్కు ద్వారా నిధులు మంజూరు చేశారు. తలకొండపల్లి మండలంలోని తలకొండపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా వెల్జాల్ గ్రామంలో ఏప్రిల్ నుంచి మక్కలు కొనుగోలు చేశారు. వాటి యొక్క డబ్బును ఒక క్వింటాలుకు రూ.2400 చొప్పున కొనుగోలు చేశారు. ఆ రైతులు యొక్క డబ్బులను బుధవారం హైదరాబాదులో వ్యవసాయ శాఖ. సహకార శాఖ.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్. మార్క్ఫెడ్ డి ఎం.రేఖ మహబూబ్నగర్ డిసిసిబి చైర్మన్. విష్ణువర్ధన్ రెడ్డి. తలకొండపల్లి మండలం చంద్రదాన గ్రామానికి చెందిన బండేల సంధ్య సుధాకర్ రెడ్డి. మాదాపల్లి గ్రామానికి చెందిన బయ్య శాంతయ్య. శీలం శీను. భయ్యా లక్ష్మయ్య. మాడుగుల మండలంకు చెందిన వంగల విద్యాసాగర్ రెడ్డిలకు రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా 11 .72 కోట్ల 94 లక్షల రూపాయల చెక్కును రైతులకు అందజేశారు. దీనితో రైతులకు ఒక క్వింటల్ దగ్గర ఆరు నుంచి 700 లబ్ధి పొందుతున్నారని. ఇది రైతు ప్రభుత్వం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఇఒ ప్రతాపరెడ్డి. రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాల పంపిణి

**దౌల్తాబాద్, మే 27, ప్రభాతవార్త:** దౌల్తా బాద్ మండలంలో వానకాలం-2026 సీజన్ కు సంబంధించి నేడు(గురువారం) సబ్సీడీపై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ చేపట్టనున్నట్లు మండల వ్యవసాయ అధికారి లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో పంపిణీ చేయడానికి మొత్తం 68.70 క్వింటళ్ల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇందులో జీలుగా విత్తనాలు సబ్సీడీ పోను కేజీకి రూ.81.75 చొప్పున (30 కేజీల బ్యాగ్ ధర రూ.2452.50), జనుము విత్తనాలు కేజీకి రూ.77.75 చొప్పున (40 కేజీల బ్యాగ్ ధర రూ.3110.00) రైతులకు అందజేయనున్నారు. వ్తినాలు కావలసిన రైతులు తప్పనిసరిగా తమ పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్‌కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు. ఆన్‌లైన్ ఓఎస్ఎస్‌డీఎస్ ద్వారా ఎంఎఓ పర్మిట్, క్యాష్ బిల్ పొందిన వారికే విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎఓ లావణ్య తెలిపారు.

COURT NOTICE
BEFORE THE HONB'LE I ADDL. JUNIOR CIVIL JUDGE-cum-VIII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT MEDCHAL
O.S. No. 258 OF 2026
BETWEEN:
Sri. Tadikonda Prabhakar Reddy & Another ...Plaintiffs
AND
The Tahsildar & Another ...Defendants
To
All Concerned
Please take the notice in O.S. No: 258 of 2026 filed by the plaintiffs Sri Tadikonda Prabhakar Reddy & Another before the Hon'ble I Addl. Junior Civil Judge - cum-VIII Addl. Judicial Magistrate of First Class Medchal-Malkajgiri at Medchal. You are hereby summoned to appear before this Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the O.S. on 08th June, 2026 i.e., 08-06-2026 at 10.30 A.M.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- M.GOWRI DEVI,
Advocates & Associates,
#24, 4-3-72/1/27, T.L. Kapadia Apts. Kandaswamy Lane, Sultan Bazar, Hyderabad - 500001
Ph. 9848146963

